## క్లుప్తంగా

### మంద కృష్ణమాదిగకు వినతి



మంద కృష్ణమాదిగకు వినతి పత్రాన్ని అందిస్తున్న దివ్యాంగనాయకులు

**నరసాపురం రూరల్:** దివ్యాంగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు దివ్యాంగ నాయకులు గురువారం వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు మంద కృష్ణమాదిగకు వినతి పత్రం అందించారు. నరసాపురంలో వచ్చిన ఆయనను స్థానిక వికలాంగ సంఘ నాయకులు బమ్మిడి అప్పారావు, గొడుగు సుబ్బారావు, తదితరులు కలిసి తమ సమస్యలను వివరించారు. కార్యక్రమంలో కోలా రవిప్రసాద్, గుబ్బల రామాంజనేయులు, పోలిశెట్టి బాలు, వులపర్తి ఏడుకొండలు, గుబ్బల రామాంజనేయులు పాల్గొన్నారు.

### ముురుగు డ్రెయిన్‌లో పూడిక తొలగింపు



జిన్నూరు ఎస్‌ఆర్‌పేటలో మురుగుడ్రెయిన్‌లో జేసీబీ ద్వారా పూడిక తొలగిస్తున్న దృశ్యం

**పోడూరు:** జిన్నూరు ఎస్‌ఆర్‌పేటలో స్థానికంగా ఉన్న మురుగుడ్రెయిన్‌లో పూడిక తొలగింపు పనులు చురుగ్గా సాగుతున్నాయి. పనులను గురువారం గ్రామసర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలం రావడంతో గ్రామంలో అన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా పారిశుద్ధ్య కూలీలను ఏర్పాటు చేసి డ్రెయినేజీల్లో సిల్టు తొలగింపు పనులు నిర్వహించామన్నారు. స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ప్రధాన మురుగు డ్రెయినేజీలో పూడికను జేసీబీ ద్వారా తొలగించి ప్రక్షాళన చేస్తున్నామన్నారు. డ్రెయిన్‌లో పూడిక తొలగింపుపై స్థానిక యువత, మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి వి.రాంబాబు, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు, వార్డుసభ్యులు పనులను పర్యవేక్షిస్తున్నారు.

### గ్రామదేవతకు ఆషాఢ సారె సమర్పణ



సోమరాజు చెరువు గ్రామ దేవత వెలగాలమ్మకు ఆషాఢ సారే సమర్పిస్తున్న మహిళలు

**పెనుగొండ:** సోమరాజు చెరువు గ్రామ దేవ వెలగాలమ్మ అమ్మవారికి సమరసత సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలు ఆషాఢ మాసం సారే సమర్పించారు. గురువారం వెలగాలమ్మతో పాటు, ముసలమ్మ , దుర్గ మ్మలకు సారే సమర్పించారు.

### ఎఫ్‌సీఐ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన

**ఆకివీడు:** భారత ఆహార సంస్థ ప్రజలకు ఏ విధంగా ఉపయోగపడుతుందనే విషయమై గురువారం స్థానిక ఎఫ్‌సీఐ గోదాముల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సంస్థ అధికారులు అవగాహన కల్పించారు. ఎఫ్‌సీఐ ద్వారా బియ్యం సేకరణ, నిల్వలు, గోదాముల నిర్వహణ, రవాణా, మద్దతు ధరలు, తదితర వాటిపై విద్యార్థులకు డిపో మేనేజర్ రాకేష్ కంచేటి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ దేశంలోనూ, అవసరమైతే విదేశాల్లో ఆహార కొరతను తీర్చేందుకు ఎఫ్‌సీఐ గోదాముల్లో నిల్వ ఉన్న బియ్యం ఎగుమతి చేస్తారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో పని చేస్తున్న ఎఫ్‌సీఐ బియ్యం సేకరణలతో రైతులకు మద్దతు ధర కల్పించేందుకు కృషి చేస్తుందన్నారు. ప్రజలకు బలవర్ధకమైన ఆహారం అందజేసే కార్యక్రమంలో భాగంగా ఫోర్టిఫైడ్ బియ్యంను సరఫరా చేస్తున్నామన్నారు. 1:100 పద్ధతిలో ఫోర్టిఫైడ్ బియ్యం కలిపి ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్ మేనేజర్ శివకుమార్, ఉపాధ్యాయుడు నాజీర్ పాల్గొన్నారు.

### బధిరుల పాఠశాలకు కంప్యూటర్ల బహూకరణ

**సాక్షి, భీమవరం:** పట్టణంలో టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవెంకటేశ్వర బధిరుల ఉన్నత పాఠశాలలో సమస్యలను పరిష్కరించాలని పాఠశాల సలహాసంఘం సభ్యుడు గాదిరాజు సత్యనారాయణరాజు (బాబు) అన్నారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన సలహాసంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ బధిరుల పాఠశాల హాస్టల్‌కు వార్డెన్‌ను నియమించాలని విద్యార్థులకు అవసరమైన గ్రూప్ హియరింగ్ ఎయిడ్స్, స్పీచ్ ట్రైనర్, డీజిటల్ ఆడియో మీటర్ వంటివి వినియోగించడానికి వినికిడి యంత్రాలను సమకూర్చాలన్నారు. అనంతరం డీఎన్నార్ కళాశాల అసోసియేషన్ ఆధ్వర్యంలో రెండు డెస్క్‌టాప్ కంప్యూటర్లను కళాశాల ఉపాధ్యక్షుడు గోకరాజు పాండురంగరాజు చేతుల మీదుగా అందజేశారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సేవలు

చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

**నరసాపురం రూరల్:** అర్హులైన ప్రతీ ఒక్కరికీ సంక్షేమ పథకాలు, సేవలు అందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం మండలంలోని కొప్పర్రు గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అర్హులైన వారందరికీ కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు కౌలురైతు కార్డులు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున సంక్షేమ అభివృద్ధి పథకాలను అర్హులైన ప్రతీ ఒక్కరికీ అందిస్తామన్నారు. కొప్పర్రు 1వ సచివాలయం పరిధిలోనే సుమారు 2200 మందికి ధృవీకరణ పత్రాలు అందించామన్నారు. కొప్పర్రు ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న వారికి మంజూరైన ఇళ్ల పట్టాలను కూడా ఎమ్మెల్యే ప్రసాదరాజు చేతులమీదుగా అందించారు. తొలుత పట్టణంలోని వీవర్స్ కాలనీ సచివాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వలంటీర్లు వారధిలా కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు బొక్కా రాధాకృష్ణ, కౌన్సిలర్ కె.వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ ఎస్వీ శివప్రసాద్‌యాదవ్, వ్యవసాయశాఖ ఏడీ ఈదా అనిల్ కుమారి, పోలిశెట్టి గోపీనాథ్, దొంగ మురళీకృష్ణ, సర్పంచ్ నల్లి వరలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు బద్దా శాంతకుమారి, ఇంజేటి జానికెనడీ, రావి బ్రహ్మాజీ, అందే కవికుమార్ తదితరులు పాలొన్నారు.

**మొగల్తూరులో..**

**మొగల్తూరు:** ప్రభుత్వానికి అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలాంటివని చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం పేరుపాలెం నార్త్, మొగల్తూరు 3వ సచివాలయాల పరిధిలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఏదైనా ధ్రువపత్రం కావాలంటే ప్రభుత్వ కార్యాలయాలు చుట్టూ తిరిగేవారన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతీ ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మొగల్తూరు 3 సచివాలయ పరిధిలో ఆదాయ పత్రాలు 394, కుల ధ్రువీకరణ పత్రాలు 354, రైస్ కార్డులు–7 అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పడవల మేరీ, పేరుపాలెం వెంకన్న, జెడ్పీటీసీ సభ్యులు తిరుమాని బాపూజి, ఎంపీపీ అందే సూర్యావతి,వైస్ ఎంపీపీలు కైలా సుబ్బారావు, కవురు సీతామహాలక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు కుక్కల సుశీల, మోకా మహాలక్ష్మి, కొమ్మూరి సూరయ్య నాయుడు, నాయకులు అందే భుజంగరావు, కుక్కల కృష్ణమోహన్, తన్నీడి గిరి పాల్గొన్నారు.



మొగల్తూరులో అర్హులకు పత్రాలు అందిస్తున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు



గుమ్మలూరు-2 సచివాలయం వద్ద ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న దృశ్యం

**గుంపర్రులో..**

**యలమంచిలి:** రాష్ట్ర ప్రజలంతా గత ప్రభుత్వాల పాలనకు జగనన్న ప్రభుత్వ పాలనకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని గమనించాలని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి కవురు శ్రీనివాస్ కోరారు. గుంపర్రు గ్రామ సచివాలయం వద్ద గురువారం జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే జన్మభూమి కమిటీ సభ్యుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరిగి లంచాలు ఇస్తేగాని ప్రభుత్వ పథకాలు అందేవి కావన్నారు. కానీ జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక ప్రవేశపెట్టిన వలంటీర్, సచివాలయ వ్యవస్థ వచ్చాక సిఫారసులు, లంచాలు లేకుండా కుల, మత, పార్టీ, వర్గ వివక్ష లేకుండా అర్హతే ప్రామాణికంగా ప్రభుత్వ పథకాలన్నీ అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో గుంపర్రు, కాంభొట్లపాలెం సర్పంచ్‌లు తుంగా అమూల్య, అనిశెట్టి మల్లిక, ఎంపీటీసీ సభ్యురాలు కంబాల సత్యశ్రీ, వ్యవసాయ సలహా మండలి మండల అధ్యక్షుడు బొంతు వెంకట కర్ణారెడ్డి, పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు వీరా ఉమా శంకర్, పార్టీ నాయకులు పితాని శ్రీనివాస్, ఉచ్చుల స్టాలిన్, గణపాబత్తుల ఏసుబాబు, జడ్డు బదరి, ఖండవల్లి సోనియా, పితాని కేశవరావు, ముప్పిడి కుమార్, అప్పన శ్రీనివాస్, జడ్డు శ్రీనివాస్, పితాని చిట్టియ్య, పితాని సూర్యచంద్రరావు, అయినపూడి సత్తిబాబు పాల్గొన్నారు.

**పెనుమంట్రలో..**

**పెనుమంట్ర:** పేద కుటుంబాల్లో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించేందుకే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గురువారం నెగ్గిపూడి, వెలగలేరు గ్రామాల్లో ఆయా గ్రామ సర్పంచ్‌లు మామిడిశెట్టి ధనలక్ష్మి, కొవ్వూరి మధువాణిల అధ్యక్షతన జగనన్న సురక్ష సభలు నిర్వహించారు. కార్యక్రమాలలో రంగనాథరాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం జన్మభూమి సభ పేరుతో లబ్ధిదారులనుంచి దరఖాస్తులు స్వీకరించి వాటిని బుట్టదాఖలు చేసిన పరిస్థితులు ఉన్నాయని, తమ ప్రభుత్వ హయాంలో లబ్ధిదారుల ఇంటివద్దనే వలంటీర్ల ద్వారా దరఖాస్తులు స్వీకరించి సమస్యలను గ్రామ సభల్లోనే పరిష్కరించి ఆ వెంటనే ధ్రువీకరణ పత్రాలు కూడా అందజేస్తున్నామన్నారు. మరో ముఖ్య అతిథి, రుడా చైర్‌పర్సన్, ఆచంట నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకురాలు మేడపాటి షర్మిలారెడ్డి మాట్లాడుతూ జగనన్న పాదయాత్రలో హామీ ఇచ్చిన నవరత్నాలే కాకుండా పేదల అవసరాలకు అనుగుణంగా మరెన్నో కొత్త పథకాలు ప్రవేశపెడుతూ అమలు చేస్తున్నారని, గ్రామీణ ప్రజల విద్య, వైద్య అవసరాలతో పాటు సన్న చిన్నకారు రైతుల ప్రయోజనాలే ధ్యేయంగా ప్రభుత్వం ముందుకు వెళుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వెలగల వెంకటరమణ, ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి(వాసు), జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీ సుభాషిణి, విద్యా మౌలిక వసతుల సంక్షేమ కార్యదర్శి డైరెక్టర్ కె.వేణుమాధవరెడ్డి, ఎంపీటీసీ సభ్యులు పెనుగొండ లక్ష్మి, కర్రిలక్ష్మి, సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కరరెడ్డి, మాజీ అధ్యక్షుడు కొవ్వూరి పుత్రారెడ్డి, జిల్లా కార్యదర్శి సత్తి వెంకటరెడ్డి, అల్లం బులిరెడ్డి, సత్తి విష్ణుకుమార్‌రెడ్డి, గ్రామ కమిటీ కన్వీనర్లు అల్లం బాలసాయిరెడ్డి, పాలసత్తిరాజా, కీర్తి కనకయ్య, కర్రి సురేష్‌రెడ్డి, చెల్లూరి ఆదిమూర్తి, పాల్గొన్నారు.

**కొంతేరులో..**

**యలమంచిలి:** అర్హులందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అందించడమే జగనన్న సురక్ష కార్యక్రమం ప్రధాన లక్ష్యమని కొంతేరులో వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పోలుకొండ ఏలియా భక్తసింగ్ చెప్పారు. జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గురువారం కొంతేరులో స్థానిక నాయకులు, సచివాలయ ఉద్యోగులు, సచివాలయ కన్వీనర్లు, వలంటీర్లు కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏలియా భక్తసింగ్ ప్రతి ఇంటికి వెళ్లి ఇంతవరకు ప్రభుత్వం అందించిన సేవలను వివరించి, వాటిలో ఆ కుటుంబానికి ఏమి వర్తించాయో? అడిగారు. కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్లు పోలుకొండ వెంకటేశ్వరరావు, జోగి రాజేష్ పార్టీ నాయకులు జక్కంశెట్టి భాగ్యలక్ష్మి, నిమ్మకాయల రామకృష్ణ, కుక్కల రామకృష్ణ, నిమ్మకాయల వెంకట దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

**పోడూరులో...**

**పోడూరు:** 'జగనన్న సురక్ష' కార్యక్రమంతో రాష్ట్రంలో అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు, ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు అన్నారు. గుమ్మలూరు శివారు పైడావలో సచివాలయం-2 వద్ద గురువారం 'జగనన్న సురక్ష' సభ నిర్వహించారు. ఈ సభలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీరంగనాథరాజు, నియోజకవర్గ పరిశీలకురాలు, రుడా చైర్‌పర్సన్ మేడపాటి షర్మిలారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ అర్హత ఉన్న ఏ ఒక్క కుటుంబానికి కూడా అన్యాయం జరుగకూడదనే లక్ష్యంతో 'జగనన్న సురక్ష' కార్యక్రమం చేపట్టామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిల్లే లావణ్య, సర్పంచ్ గొట్టుముక్కల సోనియారమేష్, తహసీల్దార్ ఆర్‌వీ కృష్ణారావు, ఈఓపీఆర్‌డీ ఎం.బలరామరాజు, వైస్ ఎంపీపీ ఇందుకూరి సీతారామరాజు, ఏపీ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పోతుమూడి రామచంద్రరావు, ఎంపీటీసీ సభ్యులు అంబటి సుధాకర్, పోతాబత్తుల లక్ష్మీదుర్గ, మండల కన్వీనర్ పిల్లి నాగన్న, జేసీఎస్ కన్వీనర్ పైడి ఏసుబాబు పాల్గొన్నారు. అలాగే జిన్నూరు సచివాలయం-1 వద్ద గురువారం నిర్వహించిన 'జగనన్న సురక్ష' సభలో జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, గ్రామసర్పంచ్ జమ్ము బేబీ మహాలక్ష్మి చేతులమీదుగా లబ్ధిదారులకు మంజూరైన ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ డి.సుహాసిని, టాస్క్‌ఫోర్స్ ఆఫీసర్ జి.సుబ్బారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ డి.రాజేష్, ఎంపీటీసీ సభ్యురాలు కడలి పద్మావతి, ఏఎంసీ డైరెక్టర్ జమ్ము మృత్యుంజయరావు తదితరులు పాల్గొన్నారు.

**పాలకొల్లులో..**

**పాలకొల్లు సెంట్రల్:** ప్రభుత్వం చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమంతో ప్రజలకు మరింత సేవ అందంచే అదృష్టం కలిగిందని ఎమ్మెల్సీ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కవురు శ్రీనివాస్ తెలిపారు. గురువారం మండలంలోని చింతపర్రు, దగ్గులూరు గ్రామాల్లో పట్టణంలో 11, 12, 13, 14, 15 వార్డుల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కవురు శ్రీనివాస్ మాట్లాడుతూ టెక్నికల్ ఇబ్బందులు వల్ల ప్రజలకు పరిష్కారం కాని సమస్యలను జగనన్న సురక్ష ద్వారా తక్షణమే పరిష్కరిస్తామన్నారు. ఈ సందర్భంగా కుల ధ్రువీకరణ పత్రాలు, వివాహ రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ యడ్ల తాతాజీ, జెడ్పీటీసీ సభ్యుడు నడపన గోవిదంరాజులు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ మైలాబత్తుల మైఖేల్‌రాజు, జిల్లా యువజన అధ్యక్షులు కుంచలపల్లి విన్‌స్టన్‌బాబు, పార్ని వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



పాలకొల్లులో లబ్ధిదారులకు ధ్రువీకరణ పత్రాలను అందిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్



నెగ్గిపూడి గ్రామసభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు



గుంపర్రులో సర్టిఫికెట్లు అందిస్తున్న ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్

## చేపల మార్కెట్ నిర్మాణాన్ని వేగవంతం చేయాలి

**నరసాపురం రూరల్:** పట్టణంలోని పాత ఫిష్ మార్కెట్ స్థానంలో నిర్మాణంలో ఉన్న షాపుల నిర్మాణ పనులను ఆగస్టు మొదటి వారంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం ఆయన కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇంజినీరింగ్ సిబ్బందితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఫిష్ మార్కెట్ నిర్మాణ పనులు చేపడుతున్న కాంట్రాక్టర్‌దారుడు, మున్సిపల్ అధికారులతో ఆయన మాట్లాడారు. పనులు యుద్ధప్రాతిపదికన చేపట్టి పూర్తి చేయాలన్నారు. అదే ప్రాంతంలో మాంసాన్ని విక్రయిస్తున్న షాపులకు కూడా కొత్త షెడ్డులను నిర్మించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆ ప్రాంతంలో చేపలను విక్రయిస్తున్న మహిళలతో మాట్లాడారు. కార్యక్రమంలో ఆయన వెంట వెంకటేశ్వరరావు, ఏడిదకోట సత్యనారాయణ (వైకేఎస్), చిట్టూరి కృష్ణ, వల్లభని శేఖర్, గోరు సత్తిబాబు తదితరులు ఉన్నారు.



వ్యాపారులతో మాట్లాడుతున్న చీఫ్‌విప్ ప్రసాదరాజు

## జగ్జీవన్‌రామ్‌కు ఘన నివాళి



రాజుగూడెంలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం



కొడమంచిలిలో నివాళులర్పిస్తున్న నాయకులు

**పెనుగొండ:** బడుగు, బలహీన, దళిత వర్గాల ఆశాజ్యోతి మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ అని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు అన్నారు. డాక్టర్ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా పెనుగొండ రాజుగూడెంలో ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు, వైస్సార్ సీపీ నాయకులు, పంచాయతీ పార్కు వద్ద సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ, పంచాయతీ సభ్యులు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల కన్వీనరు పలివెల శ్రీను, పార్టీ నాయకులు పోదూరి రామయ్య, చెవ్వేటి రాజు, రాపాక చిట్టిబాబు, లక్ష్మణరావు, కుసుమే నాగేశ్వరరావు, పోడూరి అప్పాజీలు పాల్గొన్నారు.

**కొడమంచిలిలో**

కొడమంచిలిలో ఆచంట మండల సర్పంచ్‌ల ఛాంబర్ అధ్యక్షుడు సుంకర సీతారాం ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్‌రామ్‌కు ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల కనీ్వనరు కొండేటి రమేష్, ఆకుమర్తి రాంబాబు, కొండేటి లక్ష్మి, కొండేటి సత్యనారాయణ, బొరుసు రాంబాబు, కొండేటి చిరంజీవి, జక్కంశెట్టి రమణ పాల్గొన్నారు.

**పాలకొల్లులో..**

**పాలకొల్లు సెంట్రల్:** భారతదేశ మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్‌రావ్ వర్ధంతి కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం స్థానిక గాంధీబొమ్మల సెంటర్ వద్ద జగ్జీవన్‌రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు యడ్ల శివాజీ, నాయకులు బోణం వెంకట్రావు, షేక్ మహబూబ్ జానీ పాల్గొన్నారు.

## 'కులాల కుంపటిగా మారుస్తున్నారు'

**పెనుగొండ:** ఓట్ల కోసం కులాల కుంపటి రాజేస్తూ రాష్ట్రంలోని ప్రజల మధ్య దూరం పెంచుతున్నారని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు విమర్శించారు. గురువారం ఆచంటలో జరిగిన జగనన్న సురక్ష సమావేశంలో పాల్గొని లబ్ధిదారులకు కుల దృవీకరణ పత్రాలు అందించారు. తమ పబ్బం గడుపుకోవడానికి సంఘాల పేరుతు వివక్షను పెంచుతున్నారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లు అవుతున్నా నియోజక వర్గంలో కుల సంఘాలను పెంచి పోషిస్తూ తమ వ్యతిరేకంగా ఉండేవారిపై కక్ష సాధిస్తున్నారన్నారు. ఇతర పార్టీలతో కలిస్తే చాలు వారిని నానా ఇబ్బందులకు గురిచేస్తూ తప్పులు, శిక్షలు వేస్తున్నారన్నారు. ముఖ్యంగా రాష్ట్రంలో ప్రతిపక్షాల పార్టీలు ఇదే పద్ధతి కొనసాగిస్తున్నారని దుయ్యబట్టారు. కులమత పార్టీలకు అతీతంగా పాలన సాగిస్తున్న ఏకైక నాయకుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో రుడా చైర్‌పర్సన్, ఆచంట నియోజకవర్గ పరిశీలకురాలు మేడపాటి షర్మిలారెడ్డి, ఆచంట సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు, పార్టీ అధ్యక్షుడు పెచ్చెట్టి సత్యనారాయణ పాల్గొన్నారు.



ఆచంటలో జగనన్న సురక్షలో మాట్లాడుతున్న మాజీ మంత్రి శ్రీరంగనాథరాజు

## పెంపుడు జంతువులపై శ్రద్ధ అవసరం

**నరసాపురం రూరల్:** పెంపుడు జంతువులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఏడీఏ డాక్టర్ వై.సుధాకర్, పశు వైద్యులు ఇంజేటి సురేంద్ర పేర్కొన్నారు. పట్టణంలోని ఏరియా పశు వైద్యశాల ప్రాంగణంలో గురువారం జూనోసిస్‌డేను నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 120 పెంపుడు కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాక్సిన్‌లు వేశారు. కార్యక్రమంలో అంజిరెడ్డి, వి.కాంచనగంగ, నారా సాయి తదితరులు పాల్గొన్నారు.

**పెనుగొండలో..**

**పెనుగొండ:** పెంపుడు జంతువుల పెంపకంలో యజమానులు జాగ్రత్తలు తీసుకుంటూ, వైద్యుల సలహాలు పాటించాలని పెనుగొండ జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన అన్నారు. గురువారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా నుగొండ పశువైద్య శాలలో రేబిస్ వ్యాధి నిరోధక టీకాలును ప్రారంభించారు. పెనుగొండ, సిద్ధాంతం, మండలంలోని రైతు భరోసా కేంద్రాల వద్ద 179 కుక్కలకు ఉచితంగా రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేసినట్లు పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.ప్రమీలారాణి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నక్కా శ్యామలాసోనీ పాల్గొన్నారు.

**పెనుమంట్రలో..**

**పెనుమంట్ర:** ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా గురువారం మార్టేరు పశు సంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పశువుల ఆసుపత్రి వద్ద పెంపుడుకుక్కలకు ఉచిత యాంటీ రేబిస్ టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మట్టా కుమారి, జెడ్పీటీసీ సభ్యురాలు కర్రి గౌరీసుభాషిణి, కర్రి వేణుబాబు, పశువైద్యశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ వి.ప్రసాద్, పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ పాల్గొన్నారు.



నరసాపురంలో కుక్కలకు టీకాలు వేస్తున్న ఏడీఏ వై.సుధాకర్



పెనుగొండలో టీకాల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ సభ్యురాలు పోడూరి గోవర్ధన



జిన్నూరులో పెంపుడుకుక్కలకు టీకాలు వేస్తున్న మండల పశువైద్యాధికారి డాక్టర్ ఎస్.మహేష్‌కుమార్

**జిన్నూరులో..**

**పోడూరు:** పెంపుడు కుక్కలకు తప్పనిసరిగా యాంటీ ర్యాబిస్ టీకాలు వేయించాలని మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్.మహేష్‌కుమార్ పిలుపునిచ్చారు. ప్రపంచ జూనోసిస్ డే సందర్భంగా జిన్నూరు పశు వైద్యశాలలో గురువారం పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేశారు. పోడూరు, పండితవిల్లూరు, పెనుమదం పశువైద్యశాలల్లో కూడా పెంపుడు కుక్కలకు ఉచితంగా యాంటీ రేబిస్ టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ ఏడీ జయకర్ జాన్సన్, పండితవిల్లూరు పశువైద్యాధికారి డాక్టర్ డి.మాధురి, పెనుమదం వీఎల్‌ఓ బి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రిజర్వేషన్ల ఘనత వైఎస్సార్‌సీపీదే



సమావేశంలో మాట్లాడుతున్న ముదునూరి ప్రసాదరాజు

**నరసాపురం రూరల్:** మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు అన్నారు. గురువారం ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి క్యాంపు కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గ మహిళా విభాగం సమావేశంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాలతో కలిసి మాట్లాడుతూ వైసీపీ పార్టీ మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. మహిళా సాధికారతకు ప్రాధాన్యతను ఇస్తూ, మహిళలు ఆర్థికంగా బలపడాలని సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మహిళల ఖాతాల్లోనే సంక్షేమ కార్యక్రమాల నిధులు జయ చేస్తున్నారన్నారు. పార్టీలో మహిళలు ఒక ప్రత్యేక శక్తిగా తయారవ్వాలని సూచించారు.

## వైభవంగా లక్ష్మీ గణపతి హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

**పాలకొల్లు సెంట్రల్:** పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం సంకటహర చతుర్థి సందర్భంగా లక్ష్మీ గణపతి హోమం ఏర్పాటు చేశారు. భమిడపాటి వెంకన్న బ్రహ్మత్వంలో జరిగిన ఈ హోమంలో ఆరుగురు దంపతులు పాల్గొన్నారు. హోమం అనంతరం పూజలో పాల్గొన్న భక్తులకు స్వామివారి శేషవస్త్రం, ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి యాళ్ల సూర్యనారాయణ, ఆలయ అర్చకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## సదరం స్లాట్ బుకింగ్స్ ప్రారంభం

**ఉండి:** ఈ ఏడాది జూలై, ఆగస్టు, సెప్టెంబర్ నెలలకు సంబంధించిన సదరం స్లాట్ బుకింగ్స్ గురువారం నుంచి ప్రారంభమైనట్లు ఎంపీడీవో ఏవీ అప్పారావు చెప్పారు. ప్రతిరోజు ఉదయం 10 గంటల నుంచి మీ సేవా కేంద్రాలు, గ్రామ సచివాలయాల్లో ఎక్కడైనా స్లాట్ బుక్ చేసుకోవచ్చని తెలిపారు. స్లాట్ బుక్ చేసుకున్న సుమారు 14 రోజులలో దరఖాస్తుదారునికి ఫోన్ వస్తుందని, సంబంధిత ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేయించుకోవచ్చని తెలిపారు.